

బుధవారం | 2 | జులై | 2025 • పేజీలు : 6


# మీ ఇంటికి ...మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి

- లబ్ధిదారుని ఇంటికి వెళ్ళి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూలై1(ప్రజా జ్యోతి) :**సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు కావాలని కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు, గెలిపించుకున్నందుకు,నా వంతు కృషిగా వారు నాకు మంచి బహుమానం ఇచ్చినందుకుగాను, వారికి సంక్షేమ పథకాలను గడప గడపకు అందిస్తూ,వారి యోగక్షేమాలు

మిగతా 2 లో...

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి
- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చని, అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు.చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు. మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని,అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు.ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృధా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు.ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయంలో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పిస్తారని అన్నారు. రోగుల పట్ల మరింత

2 లో...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- లక్ష్మీదేవిపల్లి మండలంలో పలుచోట్ల ఆత్మీయ సమావేశాలకు హాజరు
- వర్షంలోనూ కొనసాగిన ముమ్మర పర్యటన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని సత్తా చాటుదామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలంలోని బంగారు చెలక,మైలారం, గట్టుమల్ల, రేగళ్ల,లక్ష్మీదేవి పల్లి,చాతకొండ,సీతారాంపురం, తెలగ రామవరం,హేమ చంద్రాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్నా.. పలుచోట్ల తడుస్తూ కూడా సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీ సీలు,జెడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.పదేళ్ళు అధికారంలో

మిగతా 2 లో...

# మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి
- విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్
- సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని

2 లో..

# పేద విద్యార్థుల కొరకు నోట్ పుస్తకాలు అందించిన ఎస్సై హరిత



**కల్లూరు జులై 01(ప్రజా జ్యోతి):** స్ఫూర్తి ఫౌండేషన్ మొదలు పెట్టిన ఒక పలక,ఒక బలపం,ఒక పుస్తకంలో బాగంగా స్థానిక ఎస్సై హరిత స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ కి వెచ్చి 100 నోటుబుక్స్,100 పెన్సిల్స్, రబ్బర్లు, షార్ప్నర్స్ బలపాలు బాక్స్ లు నిరుపేద విద్యార్థులకు అందించమని మంగళవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించటం జరిగింది.స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకొని ఇంత తక్కువ సమయంలో ఇంతమంది ఉన్నత చదువులు చదివే డాక్టర్లు,ఎన్ఐటి ఐఐటి,ఇంజనీర్లు, నర్సింగ్ చదివే నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయటం చాలా గొప్ప విషయం,సహాయాన్ని అందిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్

## మీ ఇంటికి ...మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

తెలుసుకొని వారికి ఇంకా ఏమి కావాలి అనే ధోరణిలో సుపరిపాలన అందించడమే నా లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మీ ఇంటికి.. మీ ఎమ్మెల్యే అనే కార్య క్రమానికి మంగళవారం ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ రూ 3.59 లక్షల రూపాయలు చెక్కులను ఆమె ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అందరు బాగున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎవరైనా అనారోగ్యంతో ఉంటే వైద్యం అందించే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది,ఎవరు అధైర్యపడొద్దు మీ అందరికీ నేను ఉన్నాను అంటూ ధైర్యాన్నిస్తూ వర్షం సైతం లెక్కచేయకుండా గొడుగు వేసుకొని ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఆమె రాకతో వాడ వాడలలో ఆమెకి నీరాజనాలు పలుకుతూ వర్షంలో సైతం బొట్టు పెట్టి ఆమెను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఎన్నుకున్న మనిషిని కాబట్టి వారికి సేవ చేయడమే నా ధ్యేయమని, నియోజకవర్గ ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అండగా ఉంటానని,గడప గడపకు సంక్షేమ పథకం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, మధు, రామారావు, షరీఫ్,డి ఎన్ చారి,చల్లారి వెంకటేశ్వరరావు,సూర్య, అక్కిరెడ్డి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం



(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న బీఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి మరోసారి గట్టిగా బుద్ధి చెబుదామని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాలన్నారు.రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55లక్షల ఇళ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల కొరకు నోట్ పుస్తకాలు అందించిన ఎస్సై హరిత

(మొదటి పేజీ తరువాయి...)

చైర్మన్ శ్రీవ్యాల్ కి, ఎన్నారై ధాతలకు,ప్రతినిధి వరకా రామారావు కి,వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.ఒక విద్యార్థి చదువులో ముందుకు వెళ్ళటానికి ఒక పుస్తకం,ఒక పెన్ను ఇందనంలా ఉపయోగపడుతుందని,ఒక పలక, ఒక బలపం,ఒక పుస్తకం లో బాగంగా నా వంతు చిరు సహాయంగా నోటుబుక్స్ ను అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని,పరోపకారం అది మీ సంస్కారం,మీ మంచి మనుసుకి నా నమస్కారం అని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు,సతీమణి సితారత్నకుమారి,వాలంటీర్లు ఎస్సై హరిత కి మొక్కను బహుకరించారు. ఎస్సై దాత్రుత్వానికి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

(మొదటి పేజీ తరువాయి...)

మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మద్దతు అందిస్తామని, ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని,పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలి పారు. అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పని చేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మ దినా న్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా



నిర్వహించు కుంటున్నామని అన్నారు. ముఖ్య మంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అం దించాలని తపించేవారని, ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరు గైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచు తూ సిజెరియన్ ఆపరేషన్లు తగ్గించేం దుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యమని, కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణ లో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభు త్వానికి సంపూర్ణ సహకారం అందిం చాలని అన్నారు.కార్యక్రమంలో డి.సి. హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ మాట్లా డుతూ కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నా రు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమ మని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నా రు.ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, సెక్రటరీ జగదీష్, డాక్టర్ లు డాక్టర్ బి.శ్రీనివాస్ రావు, చందు నాయక్,వెంకటరమణ, బెజవాడ సైదులు,బిందు శ్రీరామారావు, మో తియా,తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, సంబంధిత పిహెచ్సి, యూపీఎస్సీ వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు.పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు.కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్.సత్య నారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## పాశ మైలారం సంఘటనపై ఎమ్మెల్యే దంపతులు దిగ్భ్రాంతి




**సత్తుపల్లి జూలై 1(ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా పాశ మైలారం ఓ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు తీవ్ర సంతాపం తెలియజేశారు. రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. కష్టపడే కార్మికుల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తూ,కాపాడుతుందని తెలియజేశారు.

## ముగ్గురుపై బైండోవర్ కేసులు నమోదు

- **ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్,జులై 01,(ప్రజా జ్యోతి):** మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో ముగ్గురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు.గోవిందాపురం గ్రామానికి చెందిన మేళ్లచెరువు కోటేశ్వరావు, యేసుపోగు క్రాంతి కుమార్,ఏసుపోగు రాజ్ కుమార్ ల మధ్య గొడవలు జరుగుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు వీరి ముగ్గురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.



# కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలు అస్తవ్యస్తం...

- **మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ రాష్ట్ర విత్తనా అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు**





**ముదిగొండ జూలై1( ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ప్రజలందరూ అస్తవ్యస్తమయ్యారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కోటి అనంతరాములు నివాసములో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ గ్యారంటీల గురించి ప్రశ్నించి వారికి తగిన గుణ పాఠం చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేకతే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిస్థి తి దారుణంగా ఉందని సర్పంచ్ పదవి కాలం వెళ్ళి 19 నెలల అవుతున్న గ్రా మ పంచాయతీ ట్రాక్టర్లకు కనీసం డిజిల్ కొట్టే పరిస్థితి కనపడుతుందని గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు సర్పంచి ఆస్తి కాదని అది రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకి ఇచ్చిన ఆస్తి అన్నారు. కెసిఆర్ పాలనలో విద్యకు పెద్దపీట వేసి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత నాటి ప్రభుత్వాద న్నారు. కానీ నేటి గురుకులాల పరిస్థితి విద్యార్థుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలకు వ చ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మనకు అన్ని తెలు సని అందుకే మనం అన్ని విధాలుగా వైఫల్యం చెందారన్నారు. రైతు భీమా రైతులకు సకాలంలో చెల్లించకుండా అరకురగా చేస్తూ కాలయాపన చేస్తుం దన్నారు. దీంతో పాటు మండల పరి ధిలో న్యూ లక్ష్మీపురం గంధసిరి ముది గొండ పెద్ద మండవ గ్రామాలకు చెంది న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఆయ న పరామర్శించారు. లక్ష్యం పురం గ్రామానికి చెందిన నాలబాల కిరణ్ ని గంధసిరి గ్రామానికి చెందిన రాజుల వెంకటేశ్వర్లు చెమట చంటి శివంగుల వెంకటేశ్వర్లు రౌతు వీరమ్మ పెద్దమండ గ్రామానికి చెందిన కనగాల వెంకటే శ్వర్లు ముదిగొండ గ్రామానికి చెందిన పొన్నం రవి లను కుటుంబాలందరినీ పరామర్శించారు...మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి కార్యదర్శి గడ్డం వెంకటేష్ గౌడ్ మాజీ ఎంపీపీ సామి నేని హరిప్రసాద్ మాజీ రైతు సమన్వ య సమితి మండల అధ్యక్షులు పోట్ల ప్రసాద్ మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు సీనియర్ నాయకులు కోటి అనంత రాములు ధనియాకుల వీరస్వామి బత్తుల వెంకటరావు సామి నేని నాగేశ్వర రావు నాగేశ్వరరావు గురుమూర్తి ఖాజా. పచ్చ సీతారామ య్య కోడా బాబు నాలాబాల కిరణ్ పా ల్వంచ ధర్మ నాయుడు రమేష్ తదిత రులు ఉన్నారు.

## మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాం

- **పోలూరి రామారావు**



**కారేపల్లి, జూలై 1, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని మండల పార్టీ అధ్యక్షులు పోలూరి రామారావు అన్నారు. మండలంలో పాత టిడిపి కమిటీ కొనసాగుతుందని, కొత్త కమిటీని ఇంకా జిల్లా కమిటీ నియమించలేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోలూరి రామారావు అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంతవరకు కొత్త కమిటీలు అంటూ ఏమి ఏర్పాటు చేయలేదని పాత కమిటీలే కొనసాగుతున్నాయని, ఎవరు పడితే వారు నూతన కమిటీలు వేసుకొని ప్రచారం చేసుకుంటే వాటిని నాయకులు గానీ కార్యకర్తలు గాని పట్టించుకోవద్దని ఆయన అన్నారు. ఇటీవల మండలంలో తన ఆధ్వర్యంలో పలు గ్రామపంచాయతీలలో తిరిగి 650 పైగా టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేసి జిల్లా కమిటీకి పంపించినట్లు రామారావు సూచించారు. జిల్లా కమిటీలు జిల్లా పార్టీ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ కన్వీనర్లైన వాసిరెడ్డి రామనాథం, చలపతిరావు ఆధ్వర్యంలో త్వరలో కమిటీలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. అప్పటివరకు తన నాయకత్వంలోనే టీడీపీ కమిటీ కొనసాగుతుందని రామారావు తెలిపారు. ప్రస్తుతం మండలంలో 38 గ్రామ శాఖలు పనిచేస్తున్నాయి, రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో మా పార్టీ తరఫున పోటీ చేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బోడ మంగి లాల్ ,రైతు సంఘం మండల అధ్యక్షులు దూదిపాళ్ల భాస్కరరావు, సీనియర్ నాయకులు ఆలేం వెంకటేశ్వర్లు, ఉన్నం నాగేశ్వరరావు, వేమూరి కోట చారి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

- **మండల పంచాయతీ అధికారి ఎం. రవీంద్ర ప్రసాద్**



**కారేపల్లి, జులై 1, ప్రజా జ్యోతి:** గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోనిరావోజీ తండా, గుంపెల్లగూడెం గ్రామాల్లో మంగళవారం మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు ఇండ్ల పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చేసి, వ్యాధులు ప్రబలకుండా ఉండాలని తగు చూచనలు జాగ్రత్తలు వివరించారు. ఎంపీ ఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పైనే సంపూర్ణమైన ఆరోగ్యం ఆరాధపడి ఉంటుందన్నారు. వర్షాకాలంలో వైద్య బృందం అందిస్తున్న సలహాలను పాటిస్తే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఇళ్లలో నీళ్లు నిల్వ ఉంచకూడదని ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఇంటి యజమాని చూడాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు చేసిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు

**బోనకల్,జులై 0,(ప్రజాజ్యోతి):** వివాహితపై వేధింపులు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో రావినూతల గ్రామానికి చెందిన ఓ మహిళను అదే గ్రామానికి చెందిన మరీదు సైదులు అనే వ్యక్తి గత సంవత్సరన్నార కాలంగా వేధిస్తున్నాడని ఈ విషయంపై గ్రామ కుల పెద్దల సమక్షంలో పంచాయతీలు సైతం జరిగాయని ,తాజాగా వివాహితపై మరోసారి లైంగికంగా వేధించడంతో బాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ఎఫ్ఆర్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## పేద విద్యార్థికి ట్రస్ట్ చైర్మన్ చేయూత



**కారేపల్లి, జూన్ 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మూడు రామ్ చరణ్ అనే నిరుపేద గిరిజన విద్యార్థికి పర్సా ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఉన్నత చదువు కోసం ఆర్థికంగా చేయూతని చ్చారు. ఉసిరికాయలపల్లి పంచాయితీ కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు రామ్ చరణ్ కు 7500 రూపాయలు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ ఇటీవల ఐఐటి ఖరగ్పూర్ లోసీట్ సాధించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుం బ పరిస్థితిని మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ ట్రస్ట్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన చైర్మన్ ఆర్థికంగా ఆదుకోవటానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు రాదని నిరూపించిన రామ్ చరణ్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ తరఫున నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటామన్నారు. ప్రతి సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రస్టు ద్వారా స్కాలర్షిప్లు అందజేయడంతో పాటు వివిధ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలకు తమ వంతు సహకారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## నూతన తాసిల్దారుగా కరుణాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**చింత కాని, జూలై0 1 , (ప్రజాజ్యోతి):** మండల నూతన తహశీల్దార్ గా టి కరుణాకర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు తాహసిల్దారుగా బాధ్యతలు నిర్వహించిన కూరపాటి అనంతరాజు పదవి విరమణ చేశారు, అం దులో భాగంగా మండల తహశీల్దార్ గా కరుణాకర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అనుదీప్ నియమించారు. కరుణాకర్ రెడ్డి మాట్లాడు తూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు. గతంలో కరుణాకర్ రెడ్డి బోనకల్ మండలం డిప్యూటీ తా హసిల్దార్ గా పనిచేసి, ముదిగొండ ఇన్చార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు నిర్వ హించారు, అనం తరం కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు . నూతన తాహసి ల్దార్ కు కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాల్ లను సత్కరించిన టీఎస్ యుటియఫ్





**బోనకల్,జూలై01,(ప్రజా జ్యోతి) :** పదో తరగతి పరీక్షా ఫలితాలలో 100% రిజల్ట్స్ సాధించిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి,కేజీబీవీ ఎస్ఓ ఇస్లావత్ సక్కుబాయిలను టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటంలో ప్రిన్సిపాల్స్, మరియు ఉపాధ్యాయ బృందం చేసిన కృషి అభినందినీయమని అన్నారు. ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని సమాజం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆశయాలు నిర్వహించడంలో ప్రతి ఒక్కరి భాగ్యస్వామ్యం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కార్యదర్శి పి. నరసింహారావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ,ఎం .లవకుశ రిటైర్డు ఉపాధ్యాయులు అప్పారావు, బిసి వెల్ఫేర్ ఉపాధ్యాయులు ఎం పరమేశ్వర్, సతీష్ రెడ్డి, బి నాగేశ్వరావు, రమాదేవి, నరేష్ మరియు కేజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళ్ళకు కనిపించే డాక్టర్లే నిజమైన దేవుళ్ళు



**ముదిగొండ జులై 1 ప్రజా జ్యోతి :** కళ్ళకు కనిపించే డాక్టర్లే నిజమైన దేవుళ్ళని ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అన్నారు. ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణదేవిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ మధుసూదనరావు పి హెచ్ ఎన్ రాణి సూపెరవైజర్స్ లత పద్మావతి ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు స్టాఫ్ నర్స్ కుమారి ఫార్మసిస్ట్. సత్యవతి ప్రవీణ్ దేవేందర్ ఏఎన్ఎం నిలవతి రత్నకుమారి కృష్ణమణి పద్మావతి వసంత హేమలత ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

## బీక్యా తండా గ్రామంలో దాటోడు పండుగ సంబరాలు





**కారేపల్లి, జూలై 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని వివిధ తండా గ్రామాలలో అత్యంత వైభవంగా జరుపుకుంటున్న దాటోడు పండుగ సంబరాలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శీతల భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ పండుగలో గిరిజనులు వారి బంధువులు, స్నేహితులు అందరినీ వారి ఇండ్లకి అతిథులుగా ఆహ్వానం పలికి వారికి సంతోషకరంగా ఫలహారాలు పంచుకొని, విందు ఆరగించి ఒకరితో ఒకరు సంతోషకరంగా ఆనందాలను ఒకరినొకరు పంచుకుంటూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన అజ్మీర వీరన్న నాయక్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలు అవుతున్న సందర్భంగా శీతల భవాని అమ్మవారికి మొక్కుతూ వర్షాలు ఎక్కువ కురవాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,అజ్మీరా బిచ్చ నాయక్,మాజీ సర్పంచ్ అజ్మీరా అరుణ,, నందియా నాయక్, లింగ నాయక్, లక్కు నాయక్ ,మోహన్ నాయక్, శంకర్ నాయక్ ,రాంకీ నాయక్ ,రామల నాయక్ హరి నాయక్, రాజేష్ నాయక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం,మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దదే వెంకట్ పటేల్, బాలరాజు పటేల్,సాయి పటేల్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.తెలంగాణలో మున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,అన్నదాతలుగా,గతంలో గ్రామాధికారులుగా పోలీస్ పటేల్, మాలి పటేల్ విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరా జును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

## ప్రజలకు సుపరిపాలన అందించడమే నా లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి జూలై1(ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలోని ప్రజలందరికీ సుపరిపాలన అందించటమే నా లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డును ఆమె పరిశీలించారు. వర్షాకాలం వార్డు ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ముందుగానే ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు రోడ్లు, డ్రైనేజీలను మున్సిపల్ సిబ్బందితో కలిపి పరిశీలించారు. ఎక్కడెక్కడ రోడ్లు అవసరం ఉన్నాయని, డ్రైనేజీ నీరు నిల్వ లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకునే విధంగా మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. వర్షాకాలం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, డ్రైనేజీలలో బ్లీచింగ్ చల్లించి,దోమలు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరికీ సుపరిపాలన అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రానీయను, ప్రతి ఒక్కరికి అండగా ఉండి సమస్యలు తీర్చే దిశలో ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## బ్లడ్ బ్యాంక్ ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం పట్టణంలోని 'డాక్టర్స్ వాలంటరి బ్లడ్ సెంటర్ 'ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి,మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ సందర్శించి ప్రోటోకాల్స్ ప్రకారం వసతులు, రక్తసేకరణ, రక్తం నిల్వ, రక్తదాతల రెస్ట్ రూం, రిసెప్షన్ తదితర అంశాలను పరిశీలించారు.మౌలిక వసతులు మరియు పరిశుభ్రత భవనం పరిశుభ్రంగా, సక్రమంగా వెలుతురు కలిగి ఉందా రక్త సేకరణ,పరీక్షలు, నిల్వ మరియు దాత విశ్రాంతి ప్రాంతాలు వేరుగా ఉన్నాయా చేతులు కడగడానికి,బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ సరిగ్గానే వుందా లైసెన్స్, పత్రాలు డ్రగ్ కంట్రోల్ అధికారి జారీ చేసిన లైసెన్స్ ఫారమ్ 28–సి లేదా 28–ఇ ఉందా లైసెన్స్ అందరుకి కనిపించే విధంగా పెట్టారా దాత నమోదులు,అంగీకార పత్రాలు, రక్త సేకరణ, పరీక్ష, నిల్వ, జారీ వివరాలు, దుష్ప్రభావ నివేదికలు జాగ్రత్తగా నిర్వహిస్తున్నారా రక్తదాత ఎంపిక మరియు సంరక్షణ రక్తదాతల స్క్రీనింగ్ సక్రమంగా జరుగుతున్నదా వయస్సు,బరువు, హిమోగ్లోబిన్, వైద్యపరమైన చరిత్ర రక్తదాత నుండి రాతపూర్వక అంగీకారం తీసుకుంటున్నారా దాతలు విశ్రాంతి తీసుకునేందుకు వసతి కల్పించబడిందా రక్త సేకరణ విధానం స్టెరైల్,డిస్పోజబుల్ పరికరాలు వాడుతున్నారా రక్త బ్యాగ్‌లపై ప్రత్యేక ఐడి నంబర్, సేకరణ, గడువు తేదీ స్పష్టంగా ఉందా రక్త సేకరణ శుభ్రమైన పరిసరాల్లో జరుగుతుందా రక్త పరీక్షా సదుపాయాలు తప్పనిసరి పరీక్షలు జరుగుతున్నాయా హెచ్.ఐ.వి, హెపటైటిస్ బి, సి, సిఫిలిస్ వి డి ఆర్ ఎల్,మలేరియ, బ్లడ్ గ్రూప్ పరీక్షల కోసం సరైన పరికరాలు, సాంకేతిక నిపుణులు ఉన్నారా రక్తనిల్వ స్థితి, ఉష్ణోగ్రత నియంత్రణ రక్త నిల్వ 2°C – 6°C ఉష్ణోగ్రత వద్ద ఉందా ఉష్ణోగ్రత మానిటరింగ్ మరియు అలారం వ్యవస్థ ఉందావేర్వేరు భాగాల ప్లాస్మా, ప్లేట్లెట్లు, పూర్తి రక్తం కోసం వేరుగా నిల్వ వుంచే పరికరాలు ఉన్నాయా పరికరాలు, సరఫరాలు సరిగ్గా పనిచేస్తున్న రక్త బ్యాంక్ ఫ్రిజ్, సెంట్రిఫ్యూజ్, హిమోగ్లోబినో మీటర్‌లు ఉన్నాయా అవసరమైన స్థాయిలో వైద్య సామగ్రి మరియు వినియోగదారుల వివరాలు లభ్యమవుతున్నాయా సిబ్బంది నైపుణ్యం బ్లడ్ బ్యాంక్ మాన్యువల్‌కు అనుగుణంగా శిక్షణ పొందిన వైద్యులు, టెక్నీషియన్లు ఉన్నారా సిబ్బందికి పునరావృత శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయ వ్యర్థాల నిర్వర్తన విధానం బయోమెడికల్ వ్యర్థాలు సక్రమంగా వేరు చేసి, నిర్వహిస్తున్నారా షార్ప్ కంటైనర్లు,రంగుల బిందులు ఉపయోగిస్తున్నారా పర్సనల్ ప్రొటెక్షన్ పి పి ఈ సామగ్రి వాడుతున్నారా నాణ్యత నియంత్రణ, రికార్డులు అంతర్గత నాణ్యతా తనిఖీలు జరుగుతున్నాయా బయటి నాణ్యత నిర్ధారణ (EQAS) కార్యక్రమాల్లో భాగంగా ఉన్నారా రికార్డులు కనీసం 5 సంవత్సరాల పాటు భద్రపరుస్తున్నారా లేదా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్వాహకులకు వివరించారు. ఒక బ్లడ్ బ్యాంక్ నిర్వహణ చాలా సక్రమంగా,శాస్త్రీయంగా,అధునాతనంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి వివరించారు. అధికారులతో పాటు డిప్యూటీ డెమో జి. సాంబశివరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

## వైద్యులారా వందనం

- త్రివేణి పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** మంగళవారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్. బిదన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాబిశెట్టి హాస్పిటల్ కి చెందిన డాక్టర్ జాబిశెట్టి గౌతమ్,ఆర్టో స్పెషలిస్ట్ ని, సాయిరాం హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ జం గాల, గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ ని త్రివేణి యాజమాన్యం, విద్యార్థులు కలసి స్వీట్స్ ఇచ్చి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియచేసారు.గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మనకి ఏదైనా సమస్య వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్తాం.. ప్రతి ప్రొఫె షన్‌కి ఓ టైమ్ అంటూ ఉంటుంది. కానీ, కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. మనకి ఆరోగ్య సమస్యలు ఎప్పుడు ఎదురైతే అప్పుడు వెళ్తాం. అలాంటప్పుడు డాక్టర్స్ ప్రాణాలు కాపాడతారు.నిజానికి అంత కంటే ఎక్కువే చేస్తారు. వాళ్ళు పేషెంట్ మానసికస్థితిని బట్టి వ్యవహరిస్తారు. పేషెంట్ కి బాధ కలుగకుండా చేసే చికిత్సపై దృష్టి పెడతారు. రోగి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ ఒకరికి నయం చేయలేని వ్యాధి వస్తే వారు తమ మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు కృషి చేస్తారు. అలాంటి డాక్టర్స్ కి డాక్టర్స్ డే రోజున మన కృతజ్ఞతలు తెలుపుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మానవ జీవితం అనేకమైన అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని సతమతమవుతున్నప్పుడు ఆ శారీరక రుగ్మతలను తగ్గించి మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులకు మనమందరం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని, మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులే మన పాలిటి దైవాలుగా గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ డాక్టర్ల వేషధారణలో రకరకాల వైద్య పరికరాలను పదర్శిస్తూ వాటి ఆవశ్యకతను తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై క్షేత్ర ప్రదర్శన

- యూరియా తగినంత మోతాదులోనే వాడాలి
- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు జులై01 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పి ఎస్ బి ద్రావణంలో ముంచే పద్ధతి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీ.ఎస్.బి పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. అనంతరం నానో యూరియా యొక్క ఉపయోగాలు మరియు వాడే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రవీందర్, ప్రియాంక , సౌమ్య రైతులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామానికి అండగా దాసరి మధుబాబు



**సత్తుపల్లి జూలై1(ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ లో గల ప్రకాష్ నగర్ కాలనీలో వర్షం కారణంగా డ్రైనేజీలో నీళ్లు నిలిచి ఉండటంతో చరవాణి ద్వారా గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసర వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) అతనికి చరవాణి ద్వారా సందేశం అందించారు. డ్రైనేజీలు శుభ్రంగా లేకపోవడం వల్ల మురికి నీరు రోడ్డు పైకి వస్తుందని, అతనికి తెలియజేసిన వెంటనే మధుబాబు జెసిబి ఏర్పాటు చేపించి,యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రకాష్‌నగర్ కాలనీలో నీళ్లు నిలవకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని, వర్షాకాలం కారణంగా నీళ్లు నిల్వ లేకుండా చూడాలని ఆదేశించారు. వెంటనే కాంగ్రెస్ యువజన సభ్యులు జెసిబి తోటి ప్రకాష్ నగర్ లో శుభ్రం చేయించారు. మధుబాబు సేవలకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ, జులై 1 (ప్రజా జ్యోతి ) :**సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ దంపతులను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. వారు మాట్లాడుతూ డాక్టర్స్ గా ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు రాజకీయాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శ దంపతులుగా నిలవడం సంతోషకరమన్నారు. వారికి ప్రత్యేక డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మర్సకట్ల బాబురావు, టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**నేలకొండపల్లి, జులై 1ప్రజా జ్యోతి :**సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంగళవారం స్థానిక మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్; మేకల వెంకటేశ్వర్లు, కొమ్మినేని పుష్పావతి, గరిడేపల్లి రామారావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, అడపాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకు కనిపించే డాక్టర్లే నిజమైన దేవుళ్ళు

- లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు




**తల్లాడ, జులై 1 (ప్రజా జ్యోతి) :** సమాజంలో ప్రజల ప్రాణాలు కాపాడే కళ్ళకు కనిపించే దేవుళ్లే నిజమైన డాక్టర్లు అని తల్లాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఐ రత్న మనోహర్,, డాక్టర్ నీలిమతో పాటు పలువురు డాక్టర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు, ఎలెక్ట్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, ఎలక్ట్ సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, ఎలెక్ట్ ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, కటికి వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి ,సింగిరికొండ సతీష్, తోట శ్రీనివాసరావు, తోట మురళి, దాసరి శ్రీనివాసరావు, గుడిపల్లి బాలకృష్ణ, మూలగుండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**బోనకల్,జులై 01,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ ఆకస్మికంగా సందర్శించారు,ఆరోగ్య కేంద్రం నందు రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్యుల హాజరు, వైద్య రికార్డుల నిర్వహణ మొదలైనవి పరిశీలించారు,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, జాతీ య వైద్య దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవం తి ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మండల అభివృద్ధి అధికారి ఆర్ రమాదేవి, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫి,బిజిలి, డాక్టర్ రవళి,డాక్టర్ ఏంజెల్స్, స్వర్ణ మార్త, హె ల్త్ సూపర్వైజర్ దానయ్య,ఆస్పత్రి సిబ్బంది,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## డాక్టర్లే నిజమైన దేవుళ్ళు

- ఘనంగా డాక్టర్స్ డే





**కల్లూరు జూలై 01(ప్రజా జ్యోతి):** సమాజంలో ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లే నిజమైన దేవుళ్ళని లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రాయల మురళి,ట్రెజరర్ దారా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో ఉన్న డాక్టర్ రాధాకృష్ణమూర్తి, సోమలింగా రెడ్డి,మాధవి,ఆరోగ్య హాస్పిటల్ డాక్టర్,ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నవ్యకాంత్ లను శాలువాతో ఘనంగా సత్కరించటం జరిగినది.అదేవిధంగా చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఇస్రత్ తభసుం,ప్రత్యూష,సాకేత్ లను ఆసుపత్రి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితర సిబ్బంది కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రామారావు,శ్రీకర్, పిహెచ్ఎన్ అన్నమ్మ, హెచ్ వి నాగమణి ఖమ్మం రీజినల్ చైర్ పర్సన్ చలువాది నగేష్,కల్లూరు లయన్స్ క్లబ్ లోని చారుగుండ్ల అచ్యుత గుర్రం వెంకటేశ్వరరావు,కొప్పురపు నరసింహారావు గంగుల నారాయణరావు,నాగబండి శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల రాకపోకలకు అంతరాయం లేదు

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :**ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు నుండి నాయుడు పేట మున్నూరు వంతెన వద్ద వాహనాల రాకపోకల ఏటువంటి అంతరాయం లేదని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. నాయుడు పేట నుండి మున్నేరు వరకు గల డ్రైనేజ్ కాలువ పూడిక పనులను చేపట్టడం వల్ల మంగళవారంసాయంత్రం 7:00 గంటల నుండి 8:30 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళించడం జరిగిందని 8:30 గంటలకు తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు.కొంతమంది మున్నేరు వరద పెరుగుతుంది కాబట్టి ట్రాఫిక్ మళ్ళించారని సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దని సూచించారు.

# ఎక్కడా యూరియా కొరత లేదు..

- ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి: ధనసరి పుల్లయ్య



**పెనుబల్లి, జులై 01 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి రైతు వేదిక నందు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ప్రసాద రాజు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు యూరియా పంపిణీ గురించి అడిగిన ప్రశ్నలకు ధనసరి పుల్లయ్య సమాధానంగా ఎక్కడ యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. అనంతరం రైతులు యూరియాను జాగ్రత్తగా వాడాలని, నానో యూరియా వాడుకోవాలని రైతుల కు అవగాహన కల్పించారు. తర్వాత సత్తుపల్లి డివిజన్ లోని విత్తనాలు, ఎరువుల మరియు పురుగు మందుల షాప్ యజమానులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ కు వ్యవసాయ సహాయ సంచాలకులు, సత్తుపల్లి వి. శ్రీనివాస రెడ్డి విత్తనాలు, ఎరువుల మరియు పురుగు మందుల నియంత్రణ చట్టాలు గురించి పూర్తి అవగాహన కల్పించారు. నానో యూరియా యొక్క ఉపయోగం మరియు వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాస రావు, వేంసూర్ మండల వ్యవసాయ అధికారి పి. రామోహహన్ రావు, పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ప్రసాద రాజు, కల్లూరు మండల వ్యవసాయ అధికారి డి. ఎన్. కె. శ్రీనివాస రావు, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఏం. డి. తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమం





**పెనుబల్లి, జులై 01 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం పెనుబల్లి ఆయుష్ విభాగం నందు మంగళవారం ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ కార్య క్రమం నిర్వహించారు. పెనుబల్లి ఆయుష్ హోమియోపతి హాస్పటల్ నందు మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్, సి.హె.చ్.సి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కిరణ్, ఆర్థోపెడిక్ డాక్టర్ వరుణ్, ఆయుష సిబ్బంది అయినటువంటి యోగ మాస్టర్ రామకృష్ణ, అఖి ల, రమ్య, నారాయణమ్మ, శిరీషా లను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సి. హెచ్. సి. హాస్పిటల్ సిబ్బంది, ఆయుష్ విభాగ సిబ్బం ది, రిటైర్డ్ ఉద్యోగులు చాంద్ సాహెబ్, బాబు రావు, టి. వి. రామారావు, చల మాల నరసింహారావు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న



**బోనకల్, జులై 01, (ప్రజాజ్యోతి) :** చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న తెలిపారు, అక్రమ ఇసుక రవాణా, గంజాయి, పేక ముక్కలు, కోడి పందాలు, మాదకద్ర వ్యాల వినియోగం లాంటి నేరాలకు పాల్పడిన ప్రోత్సహించిన తమ దృష్టికి తీసుకు రావాలని మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు, మధ్యవర్తిత్వం పేరుతో అసత్య ప్రచారాలు చేస్తూ పోలీస్ పేరు తో ఫిర్యాదుదారులను, బాధి తులను ఎవరు ఐనా ఇబ్బందులకు గురి చేస్తే తమకు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెంకన్న తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ దృ ష్ట్యా చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# సివిల్ సప్లై జిల్లా మేనేజర్ పై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు



**తల్లాడ, జులై 1 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని గంగదేవి పాడు సొసైటీ లో సంచుల్లో అక్రమాలు జరిగాయని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ పై గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షులు తూము వీరభద్రరావు జిల్లా జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు లో వ్యవసాయ సీజన్లో సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే సమయంలో సివిల్ సప్లై అధికారులు సొసైటీలకు ఖాళీ సంచలన పంపిణీ చేసే సమయంలో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడి మిల్లర్లతో కుమ్మక్కై సొసైటీలను గుదిబండగా మార్చాలని తల్లాడ మండలం గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే ఈ ఏడాది గంగపాడు సొసైటీకి ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే సమయంలో 50% కొత్త బస్తాలు 50 శాతం పాతవి అందించాల్సి ఉండగా 20 శాతం కూడా కొత్త బస్తాలు పంపిణీ చేయకుండా పాత సంచులు దెబ్బతిన్న సంచులను సొసైటీలకు పంపించి ఆనందం పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు సొసైటీకి రెండు లక్షలు పైగా సంచులను సొసైటీ పరిధిలో కొనుగోలు చేసి న కేంద్రాలకు తరలించగా దాదాపు 13 వేల సంచులు చినిగినవి పాతవి ఉండటంతో వాటిని ఈనెల 30వ తేదీన ఖమ్మం సమీపంలోని బసాపురం గోడౌన్ లోకి రెండు వాహనాల్లో బస్తాలను తరలించగా వాటిని దింపుకునేందుకు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నిరాకరించి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని తెలిపారు. తమ సొసైటీలో బస్తాలు ఖాళీ సంచులను నిల్వ చేయాలంటే స్థలం లేకపోవడంతో తాము సంచుల్ని తీసుకొచ్చిన గోడౌన్ కు తరలించగా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాము బస్తాల కట్టకు హమాలీలకు పది రూపాయలు చెల్లిస్తుండగా, బసవపురంలో మాత్రం 40 రూపాయలు హమాలీలకు చెల్లించాల్సి ఉంటుందని, దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల నుండి రెండు వాహనాలు బసాపురం గోడౌన్ లోనే మూలుగుతున్నాయని, కిరాయి భారంగా మారనుందని అధికారులు చర్యలు చేపట్టాలని సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఎగరేసిన
- తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి: కృష్ణ నాయక్
- ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్



**పెనుబల్లి, జులై 01 (ప్రజాజ్యోతి):** జూలై 1 న లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం సోమ్లా నాయక్ తండ గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి జెండా ఆవిష్కరణను రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణనాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ లు నిర్వహించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు వడిత్య దాసు రామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్ పిలుపుమేరకు ప్రతి తండాలో నంగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి జెండా ఎగురవేయాలని ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తుంది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ మాట్లాడుతూ 1997 జూలై 1న లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందని, మా తండాలో మా రాజ్యం గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో మేమెంత మందిమో మాకంత వాటా కావాలనే నినాదంతో. వడిత్య. దాసు రామ్ నాయక్ నాయకత్వంలో ఆవిర్భవించిన లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం పోరాట ఫలితంగా గత ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 3000 వేలకు పైగా నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిందని, మా తండాలో మా రాజ్యం లక్ష్యాన్ని సాధించామని. మేమెంతమందిమో మాకంతవాటా కావాలని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లను పెంచాలని ఆరు శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి గత ప్రభుత్వంలో పెంచేల చేసుకున్నామని, ఇది లంబాడి హక్కుల పోరాట సమితి విజయం అదేవిధంగా లంబాడీల భాష గోర్ బోలి ని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేసుకున్నాం. లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతో ఎన్నో సమస్యలను సాధించుకునం. భవిష్యత్తులో నిరంతరంగా లంబాడి జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉంటదని విద్యార్థుల, ఉద్యోగుల, రైతుల , మహిళల పక్షాన లంబాడి జాతికి ఏ అన్యాయం జరిగినా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కమిటీ చూస్తూ ఊరుకోదని అందుకోసమే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న లంబాడీలను ఐక్యం చేస్తూ భవిష్యత్తులో పోరాటంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు ముందుండాలని కోరుతున్నాము. లంబాడీల పై జరుగుతున్న దాడులను, కుట్రలను ఛేదించడం కోసం తండాల అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మన తండాలను అభివృద్ధి పథంలో నడిపించాలి, మన భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. లంబాడి నగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి 28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జులై 1న పెద్ద ఎత్తున లంబాడీ హక్కుల పోరాట సమితి నగారా భేరీ జెండాలు ఎగరవేసి సంబరాలు నిర్వహించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు నిస్తున్నది మన తండాలలో లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలు రక్షించుకోవాలని, లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్, పెనుబల్లి మండల అధ్యక్షులు పాండు నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు నందు నాయక్, సత్తుపల్లి మండల అధ్యక్షులు హసావత్ కృష్ణా నాయక్, వర్మావత్ మంగు నాయక్, నాగులు నాయక్, వశనాయక్ సోనీ బాయి, బిక్కు నాయక్, కోమటి బాయి, వాలీబాయి, దుర్గాబాయి, దుర్గి బాయి, జీజ బాయి, పద్మాబాయి, జ్యోతిబాయ్, సుజాత బాయి, ఉమాబాయి, దివ్య బాయి తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ సత్యనారాయణ రెడ్డి సేవలు అమోఘం... ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై1(ప్రజా జ్యోతి ):** ఇటీవల పదవీ విరమణ పొందిన పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి సేవలు అమోఘమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం కృషి బైపాస్ రోడ్ లో గల పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందారు. ఆమె మంగళవారం ఆ దంపతులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిలిపేది ఉపాధ్యాయులేనని, ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చిన ఆయన సేవలను వెలకట్టలేని అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గండుగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయు లుగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన నరసింహా రావు కలుసుకొని ఆయనను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, వినుకొండ కృష్ణ, రఫీ తదితరులు ఉన్నారు.